కథ

జీవితం

సౌదం రామోహన్

నేర్చిన పాఠం

చీకటి పడుతుండగా కృష్ణ హోటల్ గదిలో అడుగుపెట్టేడు కోటివిప్పి వంకీకి తగిలించి, కిటికీకి దార్లాతిరవాడు. కిటికీ తువ్వవగుండా బయ్యిమని దరిగాలివీస్తోంది. ఆ దరిగాలికి కృష్ణ కొంచెం కుంచించుకపోయాడు. వెళ్ళి, వాకిలిదరుపుకు చేరాడు. నూట పేస్‌కొంచి హెచ్‌డ్స్ బాటిల్‌కేసి. కిటికీదగ్గర కూచున్నాడు. కాసేపట్లో బాటిల్ ఖాళీఅయిపోయింది. ఒంట్లో వేడి. ఇనుకవరి. ఏదోతమాషాగావుంది. అతనుకొంచెం కొంచెం మరోప్రపంచంలోకి జారుకుంటున్నాడు.

హోటల్ బాయ్ తలుపు తట్టేడు. కృష్ణ తేలిపోతూ వెళ్ళి, తలుపు తీశాడు. బాయ్ కృష్ణ ని తదేకంగా ఒక క్షణంపాటు - విషయం పసిగట్టేడు.

"భోజనం ఇక్కడికే తెమ్మంటారా సార్?"

కృష్ణ ఊఁ అన్నట్టు మూలిగాడు. బాయ్ గడపదాటగానే - అతను కుర్చీలో కూచుని మళ్ళీ మరో ప్రపంచపు పొరిమేరల్లో విహరిస్తున్నాడు.

పది నిముషాల్లో తినడానికి బోయ్ అంతా విప్పిన చేశాడు. అర్ధగంటసేపు అన్నముందు కూచుని సుష్టుగా భోంచేశాడు.

కిటికీదువ్వెల గుండా దరిగాలి వీస్తూనే వుంది. మనసులో ఏవో అస్పష్టమైన కోరికలు పర్కాను గుర్రాల్లా గంతులేస్తున్నాయి.

కృష్ణ ఐదువుగా కనురెప్పలు తెరిచేడు బోయ్ టేబుల్ మీద న్న ప్లేటూ, గ్లాసూ తీసుకపోతున్నపుడు. కృష్ణ చెయ్యి పిసిరేసి, తమ్మన్నట్టు బోయ్ దగ్గరకొచ్చి "పిలిచారా సార్" అన్నాడు. కృష్ణ ఏదో అస్పష్టంగా గొణిగేడు. ఎవరికి- ఏది- అవరమో బోయ్ గ్రహించగలడు కృష్ణ ఏంకావాలంటున్నాడో వాడికి బోధపడింది. వాడు నవ్వుకుంటూ వెళ్ళాడు.

మరో గంటకి, గదిలో. నన్నజాజుల పరిమళాలు వినిపించాయి. కృష్ణ ఇత్తడిగా కళ్ళు తెరిచి చూచేడు.

ఆమె మెల్లగా స్విచ్ దగ్గరకువెళ్ళి, వెలుగుతున్నబల్బును ఆఫ్‌చేసి జీరోకాండిల్ బల్బు వెలిగించింది. అతను మత్తుగా ఆమెవేపు అలాగే చూస్తున్నాడు. ఆమె మామూలుగా నడుచుకుంటూ వచ్చి మంచానికి ఒకవైపున వారిగా కూచుంది. కృష్ణ ఒక్క ఉదుటున ఆమె ని పొదివిపట్టుకుని రొమ్ముమీదికి లాక్కున్నాడు. ఆమె రెసిస్టు చేయకుండా అలాగే ఒదిగిపోయింది అతని బాహువుల్లో వెచ్చని ఒంటి స్పర్శ - నన్నజాజుల పరిమళం - సుఖాన్వితం కొనవ్రేళ్ళ తాకుళ్ళు కృష్ణని సుషుప్తావస్థలోకి తీసుకవెళ్ళేయి.

కృష్ణకు మత్తువదలింది, లేచి కూచున్నాడు. కళ్ళుమూసుకుంటూనే వాచి చూచేడు. ఒంటిగంటయింది. లైటు వెలుగుతోంది మంచానికి అల్లంత దూరాన కుర్చీలో కూచుని ఆమె ఏదో పుస్తకం చదువుతోంది. కృష్ణారావులేచి కూజాదగ్గరకువెళ్ళి నీళ్ళు తాగి సిగరెట్ కాల్చి మళ్ళీ మంచంమీద కూచున్నాడు.

ఆమె పుస్తకంమూసి అతనివైపు తిరిగి "మీరూ లేచారా?" అన్నది.

రాత్రి మత్తులో అతను ఆమెను సరిగా గమనించలేదు. మనిషి చాలా అందంగా ఆకర్షణీయంగా వుంది. కట్టుకున్న బట్టలు కూడా ఖరీదైనవే. రెండు చేతులకూ బంగారు గాజులున్నాయి. ఉడిచేతికి వాచీ వున్నది.

కృష్ణ ఆలోచనా ప్రవాహాన్ని ఆమె అనిపేసింది.

"మీరిపుడే లేచారా?" నవ్వుతూ అడిగింది.

"అవునవును" అతను ఆమె దగ్గరకు వెళ్ళి, ప్రక్కనున్న కుర్చీలో కూచున్నాడు. ఆమె లేచి నిలబడింది.

"కూచోండి కూచోండి".

ఆమె యేం పరవ్వుడా మూసిన పుస్తకం పేపు చూస్తున్నది.

కృష్ణారావు ఆమెని తదేకంగాచూస్తూ "ఈమె ఆమే. సందేహంలేదు. ఆమే..." అనుకున్నాడు.

"మీరిందాకా ఆ ఇంగ్లీషు పుస్తకం చదువుతున్నారా?" అతను మళ్ళీ సిగరెట్ వెలిగించేడు.

"అబ్బే ఊరకే చూస్తున్నా..." నన్నగా నవ్వింది.

ఆ మాట్లాడే తీరూ, ఆ చిదుపవ్వూ పుస్తకాన్ని సుతారంగా కొనవేళ్ళతో పట్టుకున్నదీ ఆ పద్ధతీ.సందేహంలేదు ఈమె ఆమే కృష్ణగారి స్మృతులో తేలిపోతున్నాడు. ఆమె నిర్ద్దాంగా పేజీలు తిరగేస్తోంది. కానీవుండి "క్షమించండి మీకు పెరఫెక్ట్ రవనలంటే ఇష్టం కదూ?" అన్నాడు అతను.

ఆమె కొద్ద ఉలికిపడి, "అవి ఎవరన్నారు?" అన్నది నవ్వుతూ.

అతను కూడా నవ్వుతూ. "అయితే మీపేరు నిర్మలకదూ? అన్నాడు.

"ఎవరన్నారు?" మళ్ళీ అల్లాగే నవ్వుతున్నది.

"నిజంచెప్పండి. మీ పేరు నిర్మల ... ఒక్కప్పుడు అంటే అయిదేళ్ళక్రితం మీరు బి. ఏ. చదువుతూ చేశారు. అవునా? ఇంకా మీది కర్నూలు అవునా? కాదా?" దిక్కెత్తేలా సూటిగా ప్రశ్నించాడు కృష్ణ. ఆమె కృష్ణ మొహంలోకి నిరాలంగా చూస్తున్నది.

కృష్ణ అయిదేళ్ళ గతంలోకి జారుకున్నాడు చిత్తన్న ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి స్వతంత్రంగా బతకాలనే ఉద్దేశంతో కర్నూలులో తను బ్యూరోమెంబరుగా పనిచేస్తూండిన రోజులవి. కాలేజీలూ పెద్దగిర్రింగూ తనుకాక మరోయిద్దరు టీచర్లు. వెంచిలూ వర్కింతం వచ్చింది నరస్థితి. ఇక ఆమెను వదిలించుకోనూ చేతకాక. లేడీ టీచర్ వుండటం ఇన్స్టిట్యూట్‌కు కూడా ఒక విధంగా గ్లామర్ వస్తుందన్న ఉద్దేశంతోటి ఆమెను రోజూ ఒక పీరియడ్ సోషల్‌స్టడీస్ తీసుకోమన్నారు.

తర్వాత నాలుగైదురోజులు గడిచింది పరోక్షంగా విద్యార్థుల్ని కదిపి చూచాడు కృష్ణ.

"నిర్మల మేడమ్ చాలా బాగా చెబుతున్నది సార్" అన్నారంతా.

తను అప్పుడప్పుడు ఆమెతోటి చదువుల గురించీ ఉద్యోగాల గురించీ రాజకీయాల గురించీ మాట్లాడేవాడు. "అమ్మాయి గట్టిదే. అంతో ఇంతో ప్రతిభ వున్నమనిషే" అనుకున్నాడు కృష్ణ.

తర్వాత రెండు రోజులు గడిచిందో లేదో ఆకస్మాత్తుగా ఆ సంఘటన జరిగింది. ఒకరోజు సాయంత్రం మెట్రిక్ విద్యార్థులంతా గుమిగూడి ఆఫీసుకి వచ్చారు నాన్న వచ్చిన పద్ధతిచూసి ఆశ్చర్యపోయేడు కృష్ణ. అప్పుడు సోషల్‌స్టడీస్ పీరియడ్ జరుగుతుండాల్సింది. అసిస్టెంటు ఎంగేజ్ చేస్తుందనుకున్నాడు పిల్లకాయలు ఒకర్నొకరు తోసుకుంటూ ఏదో కొంపదీసి "సార్ మేమొక్కడ జీరంకట్టిదనుపుకున్నాం. మాకంతా క్యాలైడ్‌టిదర్రేవాలి. ఎవరో యస్పీడు, బి ఏడు మాకుపదుపుతున్నదం మాకిష్టంలేదు ఆ మేడమ్ బి. ఎ ఫెయిలయిందట మాకన్నీ తెలుసుసార్, మాకుఆపనద్దు బి ఇడి. టీచరేకావాలి. మీరుకాదుకూడదంటే మా అమ్మాన్నులు మాకివ్వండి, మేం సత్యంసార్‌దగ్గిరే చదువుకుంటాం" అన్నారు ఏకకంఠంతో.

వాళ్ళకు నచ్చజెప్పేందుకు తను చేయని ప్రయత్నమంటూ లేదు. అయినా వదిలంగ లేకపోయింది. ఆఫీసుకి ఆమెని పిలిపించి విషయం సాకల్యంగా చెప్పి, ఓ ఇరవై రూపాయలు చేతిలో పెట్టాడు ప్రతిపలంగా.

"అయితే నేను టీచర్‌గా పనికిరానంటారా?" అన్నది ఆమె దీనంగా, కరుణంగా.

ఆమె మాటల్లో దాక్కున్న ఆమె తల్లి, తమ్ముడూ, చెల్లి - అస్పష్టంగా కనిపించారు కృష్ణకు. అతని గుండె బరువెక్కింది. "పనకొస్తుందండీ మీకేం బాగానే చెబుతారు కానీ పిల్లకాయలు క్వాలిఫైడ్ టీచరే కావాలంటున్నారు కదా. అదే వచ్చిన చిక్కు. ఈ విషయంలో వాళ్ళను వ్యతిరేకించగా నాకతుకుదేమిటి? కాస్త పోకుండి. పూర్ ఫెలో మరిట ఎవరు చూశారండీ" అన్నాడు కృష్ణ.

తర్వాత ఆమె కనబడలేదు. కృష్ణ గతస్మృతుల్లోంచి చేరుకుని ఆమెవేపు చూసేడు.

ఇరువురూ, వేగంగా గాలి పీల్చుతోంది. కన్నీళ్ళు చెక్కిళ్ళ మీదుగా దుముకుతున్నాయి.

"నిర్మలగారూ..." కృష్ణమాట పూర్తి చేయలేదు. ఆమె భయంగా. బారగా. నంగోతంగా ఆతనివేపు చూస్తూ, ఉన్నట్టుండి రెండు చేతులతో మొహం కప్పుకొని. లేచి మంచంమీద దభీమని పడ్డది.

అతను ఆమెనే చూడలేక పోయాడు. ఆమె ఎక్కిళ్ళు, ఉచ్ఛ్వాస నిశ్వాసాలు,ఇంకా స్పష్టంగా వినవడుతూనే వున్నాయి. కృష్ణ గుండె పానుదూరాలో, వేదనతో నిండిపోయింది.

దేశాలు, వాటి పరిచయం [1] బర్మా

శ్రీ నరేంద్రదేవ్

బ్రిటిష్ ఆగ్నేయ ఆసియాలో వున్న ప్రజాస్వామికదేశం వైశాల్యం 2.61.789 చదరపుమైళ్ళు జనాభా 2 36 64 000

పరిహద్దులు: బర్మాకు ఉత్తరదిక్కున చైనాదేశం వుంది. దక్షిణాన అండమాన్ సముద్రంవుంది. తూర్పున థైలాండ్ లాయోలాండ్ దేశాలు వున్నాయి. పశ్చిమాన భారత దేశం, పాకిస్తాన్ దేశాలు హిందూ మహాసముద్రం సరిహద్దులుగా వున్నాయి. బర్మా ఉత్తరకొనమునుండి దక్షిణ కొనకు 1301 మైళ్ళు.తూర్పునుండిపశ్చిమానికి 575 మైళ్ళు వ్యాపించి వుంది.

జనాభాపరంగా బర్మాఉత్తర దిక్కునుండి దక్షిణదిక్కుకు ప్రవహిస్తూవుంది. ఇది బర్మాలోని పెద్దనది.బర్మాలో పెద్ద పర్వతశ్రేణి అరకాన్ ఈ శ్రేణి దేశ పశ్చిమప్రాంతంలో వుంది.

వాతావరణం: బర్మామధ్య రేఖకు ఉత్తరంగా ఉష్ణమండల ప్రాంతంలోవుంది. మధ్యబర్మాలో వర్షపాతం తక్కువ. తీర ప్రాంతంలో ఎక్కువ. బర్మా భూభాగంలో 60 శాతం అడవి వ్యాపించి వుంది ముఖ్యపట్టణం:బర్మాముఖ్యపట్టణం రంగూన్ జనాభా 8 22,000 రేవుపట్టణం,వాణిజ్యకేంద్రం,విద్యాకేంద్రం.జాతీయపరిక్షేత్రం పగోడా (బౌద్ధాలయం) ఈ నగరంలోనే వుంది

అధికారభాషా : బర్మీస్

జాతులు: బర్మాలో స్థానికంగా వందకు పైగా జాతులు వున్నాయి కాని వాటిలో బర్మీస్, కరెన్స్ చిన్స్ షాన్స్. మాన్స్ జాతులే ముఖ్యమైనవి. మొత్తం జనాభాలో బర్మీస్ జాతి సంఖ్య 75 శాతం. బర్మాలోని ప్రజలు మంగోలాయిడ్ భాషా జాతులకు చెందినవారు. బర్మాలో పీనుగాక 10 లక్షల మంది భారతీయులు, 4 లక్షల మంది చైనీయులు, 20 వేల మంది యూరోపియనులూ నివసిస్తూ వున్నారు.

మతం బర్మాలో 85 శాతం ప్రజలు బౌద్ధమతస్థులు ఇస్లాం 4 శాతం. క్రిస్టియనిటీ, హిందూమతాలు కూడా వున్నాయి క్రీస్తు యానిటీ కరన్‌తాలో ఎక్కువ వ్యాప్తిలో వుంది.

పంటలు: బర్మాలో నదీ డెల్టా ప్రాంతం మిక్కిలి సారవంతమైంది బర్మాలో వరి ప్రధానమైన పంట ప్రత్తి, పొగాకు, కబ్బరు, వేరుశనగ, నువ్వులు జొన్న, బర్మాలో పంటలుకూడా బర్మాలో పండుతాయి

బర్మా అడవుల్లో కలప, ఎనుగు, ప్రేగు విస్తారంగా లభ్యమౌతాయి. బర్మా కలప జపాన్ వసిద్ధికెక్కినది బర్మా ఎగుమతుల్లో రెండవస్థానం కలప ఆక్రమించుకొంది.

వ్యవసాయ రంగంలో ఎక్కువ, దున్న పోతులు ఎరువుగా పుయోగపడుతున్నాయి

బర్మా ఎగుమతులలో గొర్రెలు, మేకలు ముఖ్యమైనవి బర్మాలో ఏనుగులు కూడా విస్తారంగా వున్నాయి. మత్స్య పరిశ్రమ కూడా ముఖ్యమైనది.

పరిశ్రమలు: బర్మాలో పెట్రోలియం విస్తారంగా లభ్యమౌతుంది. రాగి ఇనుము సీసం, టిన్, వజ్రం జింక్. టంగ్‌స్టన్, వెండి, బంగారం లోహాలు, బొగ్గు కూడా లభ్యమౌతున్నాయి.

పెట్రోలియం శుద్ధి కర్మాగారాలు చిమ్నీలు మిల్లులు కలప పరిశ్రమలు గోనె పంచులు బట్టలు సిగరెట్లు పెంకులు తయారుచేయు పరిశ్రమలు బర్మాలోని ముఖ్యమైన పరిశ్రమలు

విదేశీ వ్యాపారం:

బర్మా పనుకులు ఎక్కువగా ఇండియా, బ్రిటన్, జపాన్, ఇండోనేషియా, పాకిస్తాన్, సిలోన్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి ఎగుమతి పనుకుల్లో బియ్యం, తెలగపిండి పెట్రోలు, కలప, రబ్బరు ఎక్కువమంత ముఖ్యమైనవి.

బ్రిటన్, ఇండియా, జపాన్, పశ్చిమ జర్మనీ, చైనా, అమెరికా దేశాలనుండి బర్మా తనకు కావలసిన సరకులను దిగుమతి చేసుకుంటూ వుంది. దిగుమతి సరకులో యంత్ర పరికరాలు ఇనుపసామానులు, నూలు వస్త్రాలు ముఖ్యమైనవి.

నాణెము: ప్రస్తుతం బర్మాలో రూపాయి వున్నది నాణెము పేరు కుయిట్. ఒక కుయిట్‌కు పందిపైసలు. 1965 లో కొత్త కరెన్సీ ప్రవేశపెట్టబడింది. 1947 ఏప్రిల్ 1 వరకూ ఇండియా నాణెములే బర్మాలో కూడా చలామణీలో వుండేవి.

రహదారులు:

1962 నాటికి బర్మాలో 24 900 కిలోమీటర్ల రోడ్డు మార్గాలు, 8100 కిలోమీటర్ల రైలు మార్గాలు వ్యాప్తిలో వున్నాయి 1937.39 సంవత్సరాల మధ్యకాలంలో రైలు బర్మా దేశం మధ్య 831 మైళ్ళ పొడవు గల రోడ్డు నిర్మింపబడింది ఈ రోడ్డును "బర్మా రోడ్డు" అని పేరు పెట్టారు. చైనా తూర్పు తీరప్రాంతాన్ని జపాన్ ఆక్రమించడంవల్ల చైనాకు ఓడరేవు వనరు కల్పించే నిమిత్తం ఈ రోడ్డు నిర్మింపబడింది.

చరిత్ర

క్రీ॥ శ॥ 9 వ శతాబ్దంలో బర్మన్ జాతివారు తూర్పు టిబెట్ ప్రాంతం నుండి బర్మా దేశంచేరి స్థిరవాసులని చరిత్ర కారుల కథనం. బాంగో వంశం రాజులకాలం 16వ శతాబ్దంలో బర్మాలోని ఎగువ ప్రాంతాలు కలిసివేయబడి సమైక్య బర్మా ఏర్పడింది 1820లో అస్సాం ప్రాంతాన్ని బర్మా రాజు ఆక్రమించుకొన్నాడు. 1824లో బ్రిటిష్ ఇండియా పాలకులు అస్సాం నుండి బర్మా వారిని తరిమివేశారు.

1511లో పోర్చుగీస్ వర్తకులు బర్మాలో ప్రవేశించారు. 1852.55 మధ్య బ్రిటిష్ వారు 3సార్లు పోరాటం జరిపి క్రమక్రమంగా బర్మాను ఆక్రమించారు. 1930 - 31 సంవత్సరాల్లో బర్మా రైతులు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా విశేషమైన పోరాటాలు జరిపారు. 1936 లో బర్మాను బ్రిటిష్ వారు ఇండియానుండి విడదీశారు

2 వ ప్రపంచ యుద్ధకాలంలో 1942 మే నుండి 1945 వరకూ బర్మా జపానీస్ ఆక్రమణలోవుంది

స్వాతంత్ర్యంకోసం పోరాటం: బర్మా ప్రజల స్వాతంత్ర్య పోరాటం 2 వ ప్రపంచ యుద్ధకాలంలో తారాస్థాయికి చేరుకొంది బర్మా జపాన్ మిలిటరీ శక్తులు ఆక్రమించుకొన్న తరువాత '30 వీరుల' పేరుతో బాంగ్‌కాంగ్‌లో బర్మా స్వాతంత్ర్య సైన్యం ఏర్పడింది. ఈ సైన్యంలో అనేక పార్టీలకు చెందిన దేశభక్తులు సైనికులుగా చేరారు. వీరు 1943 లో బర్మాలో ఒక స్వతంత్ర ప్రభుత్వాన్ని స్థాపించారు. ఆ ప్రభుత్వ నాయకులుగా జపాన్ అంగీకారంతో నెవిన్, ఆంగ్ సాన్ ఉన్నారు. బర్మాలో రెండవ ప్రపంచ యుద్ధానంతరం యాంటీ ఫాసిస్టు పీపుల్స్ ఫ్రీడంలీగ్ (ఎ. యస్. యస్. ఎల్) నాయకత్వాన తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వానికి ఆంగ్‌సాన్ నాయకుడుగా వుండేవారు. ఈయన 1947 జూలై 19 న హత్యకావింపబడగా తన అనుచరులతో పాటు కాల్చివేయబడ్డారు.

1948 జనవరి 4 న బర్మా బ్రిటిష్ సామ్రాజ్యం నుండి స్వాతంత్ర్యం పొందిన నాటి నుండి బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో సభ్యురాలుగా వుండడంలేదు. ప్రస్తుతం బర్మా 37 దేశాలతో దౌత్య సంబంధాలను కలిగివుంది

రాజ్యాంగ విధానం: బర్మా రాజ్యాంగం ప్రకారం బర్మాకు నామకా ఒక అధ్యక్షుడు వుంటాడు. ప్రధాన పాలకుడుగా ప్రధాని వుంటాడు 4 సంవత్సరాలకు ఒకసారి పార్లమెంటుకు ఎన్నికలు జరగవలసివుంది. 18 వం॥ వాటికి వారికి ఓటింగ్ హక్కువుంది. పార్లమెంటులో చాంబర్ ఆఫ్ రిప్యూటీస్ (దిగువసభ) చాంబర్ ఆఫ్ నేషనాలిటీస్ (ఎగువసభ) వున్నాయి. ప్రస్తుతం పార్లమెంట్ రద్దుచేయబడివుంది.

బర్మా సైన్యపరంగా ఎగువబర్మా, దిగువ బర్మా అను రెండు భాగాలుగా విభజింపబడివుంది జనాభా దెల్టా ప్రాంతం దేశ మధ్య భాగంలో వుంది. బర్మా 7 పరిపాలిత ప్రాంతాలుగాను 3. స్వయంపాలిత రాష్ట్రాలు (కరెన్, కచిన్, షాన్స్)గాను, ఒక ప్రత్యేక రాష్ట్రం (సన్) గానువిభజింపబడివుంది.

కరెన్ జాతీయులు బర్మా నుండి విడిపోవాలనే తత్వంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరుపుతూ వున్నారు.

రాజకీయ పార్టీలు

(1) బర్మాలో ప్రధాన రాజకీయ సంస్థ యాంటీ ఫాసిస్టు పీపుల్స్ ఫ్రీడంలీగ్ (ఏ. యస్ పి. యస్. యల్) ఈ సంస్థపేరుమీద పోటీలిస్టు గ్రూపులతో ఏర్పడివుంది. నేడీ సంస్థ రెండు భాగాలుగా చీలివుంది. ఈ సంస్థల్లో అతివాదులు మితవాదులు కూడా వున్నారు.

(2) బర్మీస్ నేషనల్ ప్రంట్ అనేది అతివాద రాజకీయ గల సంస్థ. ఈసంస్థ నాయకత్వంలో కమ్యూనిస్టులు వున్నారని ప్రతీతి.

కమ్యూనిస్టు ఉద్యమం

(3) బర్మా కమ్యూనిస్టుపార్టీ 1930 తరువాతబర్మాలో కమ్యూనిస్టుపార్టీ స్థాపితమయింది రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్ పాసిస్టులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ పోరాటం జరిపింది. స్వాతంత్ర్యం పొందిన తరువాత కూడా మూడో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టులపై నిర్బంధ విధానాన్ని కొనసాగించడానికి పూనుకోవడం వల్లనే బర్మా కమ్యూనిస్టులు రాడికల్ టూ టూర్ నాయకత్వాన జాతీయ విముక్తి పోరాటానికి 1948 మార్చిలో ఆయుధాలు చేపట్టవలసివచ్చింది.

1950 ఏప్రిల్ నాటికి జాతీయ విముక్తి సైన్యం70శాతంమేరాగ్రామాలనుండి విముక్తి చేయడం జరిగింది. కాని, బ్రిటిష్, అమెరికన్, భారత

(మిగతా 6వ పేజీలో)

మహిళా ఉద్యమం. కమ్యూనిస్టుపార్టీ కర్తవ్యం

శ్రీమతి గుజ్జుల సరళాదేవి
(ఆంధ్రప్రదేశ్ మహిళాసంఘ ప్రధాన కార్యదర్శి)

పురుష దేశ జనాభాలో మహిళలు సగభాగం వున్నారు. దేశంలో సాంఘిక, రాజకీయ, ఆర్థికసమస్యల పరిష్కారానికై జరిగే పోరాటంలో గాని పోరాటంలో గాని మహిళల సమచిత పాత్రను నిర్వహించవలసివున్నది.

దేశంలో వివిధ వర్గాల వారు లెదుర్కొంటున్న విభిన్నసమస్యలన్నీ స్త్రీలకూవున్నాయి. అధిక ధరలూ, వస్తువుల కొరతా, కృత్రిమ కొరత, కల్తీలు, ఎగుమత్తు వ్యత్యాసం, పోడు సమస్యలూ, విద్య వైద్యాలయాల కొరతా, నిరుద్యోగం, చాలీ చాలని వేతనాలు మొదలు నగర సమస్యలన్నీ స్త్రీలకూ వున్నాయి.

ఏ పేటా ప్రదుర్భం పెంచే అదనపు పన్నుల భారం, నీటి వసతుల కొరత, వ్యవసాయ వస్తువుల ధరలు పడిపోవడం, మొదలగు సమస్యలన్నీ రైతు స్త్రీలకు సంబంధం లేనివి కావు

దుస్తులూనికి దూసి, పుండబావికి యిచ్చి, కట్టబావికి బట్ట. రోజువారీ-సాధారణ వసులకు కనిన వేతనాలు మొదలయిన సమస్యలన్నీ వ్యవసాయ కార్మికస్త్రీలకూ ప్రాణప్రదమయినవే.

అడికరలూ, ఇండస్ట్రీలూ, చాలీచాలని వేతనాలూ, రిట్రెంచ్‌మెంట్సూ, నిరుద్యోగం విద్యా, వైద్యవసతులుకొరతా, యీ సమస్యలన్నీ గ్రామీణ-పట్టణ, పేద-మధ్య తరగతి మహిళలను తలముసకలుచేస్తున్నాయి.

ఈ సమస్యల పరిష్కారం చేసుకోవడంకోసము, కాంగ్రెసు పదుత్వం స్థానే జాతీయప్రజాతంత్ర ప్రదుత్వ స్థాపనకోసం సాగేపోరాటాల్లో స్త్రీలుకూడా సమాచితపాత్ర నిర్వహించాల్సి వుంటుంది.

ఈ సమస్యేగాక, స్త్రీలకు ప్రత్యేక సమస్యలు వున్నాయి. సాంఘికంగానూ, ఆర్థికంగానూ మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటవలసివస్తోంది. స్వాతంత్ర్యంవచ్చి రెండు దశాబ్దాలు గడచినా స్త్రీ సాంఘికంగా అనేక చిక్కులను ఎదుర్కొనవలసి వస్తోంది. ఈ చిక్కులను అధిగమిస్తేగానీ దేశాభివృద్ధికి మహిళలు తమ వంతు కర్తవ్యాన్ని నిర్విఘ్నంగా నిర్వర్తించలేరు.

ముఖ్యంగా వరకట్నం: ఇది ఏరూపంలో వున్నదీ, నాటికీ ఎలావెరిలలు వేస్తోంది యీ దుష్ట సాంప్రదాయం స్త్రీల అభివృద్ధికి ఏరకంగా ఇంటువడుతోంది. ముఖ్యంగా స్త్రీ విద్యా విధానంమీద ఏ విధంగా గొడ్డలి పెట్టుగా పరిణమించిందీ. వివరించవలసిన పనిలేదు ఈ నాటికీ ఇరా రాజ్యా విధానం చెలామణీలోవుంది ముఖ్యంగా యీ ఎద్దతి ముప్పు కుటుంబాలలో జాస్తీగావుంది. బార్యా విధాహాలు యీ నాటికి విరివిగా జరుగుతూనే వున్నాయి. యువతులయిన చితకతుపులు పునర్వివాహాలకు తగినంత ప్రోత్సాహం లభించుటలేదు

ఆస్తి హక్కులు

వరూపంలో యీ నాటి స్త్రీల ఆస్తిహక్కులు అమలులో లేకపోవడం వలన స్త్రీలు పురుషులకై ఆధారపడి వుంటున్నారు. ఉద్యోగ వ్యాపార రంగాలలో స్త్రీలకు తగినంత ప్రోత్సాహంలేదు. సమానపనికి సమానవేతనం, ఈనాటికీలేదు. ఉద్యోగిని స్త్రీల పనిస్థలం ఇంకాసవరించవలసివుంది.

ప్రకృతి సిద్ధమయిన మాతృత్వపు గురుతర బాధ్యతస్త్రీలపై వుండనే వుంది. విద్యలేని పెంచి, విద్యాయుక్తులు గరిపే పెద్దవారిని చేయడంలో తల్లికి ప్రత్యేక మయిన బాధ్యతలు వున్నాయి,

ఒకవైపున దేశంలో ప్రజలెదుర్కొంటోన్న సమస్యల పరిష్కారంకోసం, రెండో వైపున తామెదుర్కొనే ప్రత్యేక సమస్యలకోసం భారత మహిళా లోకం పరిశ్రమ ఎన్నో పోరాటాలు సాగించింది

భారతదేశ దాస్య శృంఖలాలు చేధనకై జూన్సీలక్ష్మి, నరోజినీ నాయుడు. అరుణ ఆసఫాలి మొదలు గాగల అనేకమంది వీర వనితలు రంగంలోకివచ్చి, తమ సర్వస్వాన్నులూ, స్వాతంత్ర్య యోధులుగా చరిత్రలో తమస్థానాన్ని నిలుపుకున్నారు.

గతచరిత్ర

జలియన్ వాలాబాగ్ సంఘటనలోసహా మహా విరాకరణోద్యమంలో ముఖ్యంగా 1930లో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో వేలసంఖ్యలో స్త్రీలు పాల్గొన్నారు.అనేకబోధపద్ధతిలో కృషి చేశారు. ఉప్పు పన్నును చెల్లించడం విరాకరించారు - విదేశీవస్త్ర బహిష్కరణకై పికెటింగుచేశారు. అనేకమంది లాఠీచార్జీలకు గురయ్యారు - వేలకొలది స్త్రీలు కారాగారంలో మగ్గిపోయారు.

పెద్దరిస్థలో చిట్టగాంగ్ పోరాటంలో వైతం అనేకమంది యువకులు వీరోచిత పాత్ర నిర్వహించారు. కల్పనాదత్ 'చిట్టగాంగ్ ఏకవరుగా' ప్రఖ్యాతి వహించడమేగాక, భావితరాల స్త్రీలకు పోరాటాలలో - ఉద్యమాలలో ఆదర్శంగా నిలిచారు.

ఒకవైపు ముమ్మరంగా జాతీయ పోరాటంలో పాల్గొంటూనే, మరోవైపున స్త్రీ సంఘంలో తన స్థానాన్ని విడవకుండాలని ప్రయత్నిస్తూ సాంప్రదాయం పేరుతో తమపై జరిగే అన్యాయాలను ప్రతిఘటిస్తూ వచ్చింది. అమానవీయమయిన సహగమన సాంప్రదాయానికి, బాల్య వివాహాలకు ఎదురా పడ్డతికి వ్యతిరేకంగా- రాజారాం మోహన్‌రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్ మొదలగు సంఘ సంస్కర్తల నాయకత్వాన జరిగిన ప్రతిఘటనోద్యమంలో స్త్రీలు పాల్గొన్నారు.

స్త్రీలకు పురుషులతో సమానంగా ఓటింగు హక్కులేదు. 1917 లో సరోజినీనాయుడు నాయకత్వాన పురుషులతో సమానంగా ఓటు హక్కుకోసం ఉద్యమం సాగింది, ఎంతోకాలం ఉద్యమం సాగిన తరువాత 1937 లో గానీ కొంత వరకు స్త్రీలకు ఓటుహక్కు లభించ లేదు. ప్రస్తుతం దేశంలోవున్నంతో సమంగా స్త్రీలు ఓటు హక్కు కలిగి వున్నారనే - భారత మహిళా లోకం పురుషులతోబాటు తమ తమ సమాన హక్కులకోసం రాజకీయ హక్కుకోసం పాగించిన అనేక పోరాటాలు వరిసే!

స్వాతంత్ర్యం తరువాతకూడా కాంగ్రెసు ప్రభుత్వ ప్రవర్తనకు వ్యతిరేకంగా నడుపబడిన అనేక పోరాటాలలో స్త్రీలు ఎన్నడూ సాటనే నిర్వహించారు.

దారి తాత్కాలిక తెలంగాణా పోరాటం. 'భూమికోసం - దున్నే కోరకు' నినాదాలు వ్యతిరేకంగా సాగిన మహా పోరాటంలో స్త్రీలు గెరిల్లాపద్ధతిలో గోర్కీ సృష్టించిన అమ్మలై మన కండ్ల ముందు నిలిచారు. తుపాకి గుండ్లకు గుండె లందించినవీ వనితలూ.పనిత మాంగల్యాలను పణంగా పెట్టిన వీర యోధులూ-తెలంగాణా పోరాటంలో మహా నాయకులనూ సృష్టించారు

1932 ఆగస్టు 9న జరిగిన వ్యతిరేకంగా బంజారా హిల్స్ పంచకోసం సాగిన ప్రదర్శనలూ - సత్యాగ్రహాల్లో వేలకొలది స్త్రీలు పాల్గొన్నారు

బెంగాల్లో హెచ్ కీలుకొమ్మ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో స్త్రీలు ఉజ్జ్వలపాత్రను నిర్వహించారు.

దేశం కోసం, ప్రజల కోసం, అవసరమయినప్పుడు స్త్రీలు ఎలాంటి త్యాగానికయినా వెనుదీయలేరని పోరాటాలలో రుజువుపరుచుకోంది. దీన్నిబట్టి విప్లవోద్యమంలో మహిళా పాత్ర ఎంతగా వుందో అర్థం చేసుకోవచ్చు

లెనిన్ హితవు

సోవియట్ విప్లవ పోరాటంలో మహిళల పాత్రను వివరిస్తూ లెనిన్ ఇలా చెప్పారు.

"గ్రామకమిటీల మహిళలపై,టోగార్‌లను యిక్కడ మాస్కోలోను, ఇంకా దూరంగా వున్న పట్టణాల పారిశ్రామిక కేంద్రాల్లోను ఎన్నడూ కొనసాగుతున్నపుడు అమృతంగా ప్రవర్తించారు. వారు లేకుండా మనం గెలిచి ఉండేవాళ్ళంకాము, లేదా గెలవడం చాలా కష్టమయి వుండేది. ఇదే అభిప్రాయం వారెంతటి ధైర్యాన్ని ప్రదర్శించారని! నేటికి కూడా వారెంతటి ధైర్యాన్ని ప్రదర్శిస్తున్నారు వారు ఎదుర్కొన్న దాడులు,లెమిని సహించడంలో వారు ఓర్పు ఎటువంటిదో ఒకసారి ఆలోచించండి వారు సోవియట్‌లు రక్షించు కోవాలని అంటున్నారు కాబట్టే, స్వాతంత్ర్యాన్ని కమ్యూనిజాన్ని కోరుకున్నారు కాబట్టే యివన్నీ సహించు తున్నారు " . (క్లారా జెట్కిన్ "జ్ఞాపకాలు" అనే గ్రంథం నుండి)

పార్టీ సభ్యులు, కార్యకర్తలు యీ నాడు ప్రకాశవ్యవహారంలో తమ కర్తవ్యాలను నిర్విఘ్నంగా నెరవేర్చారంటే తమ తమ కుటుంబాలలో మహిళల - ప్రత్యేకంగా భార్యల సంపూర్ణ సహకారం అవసరం అలాంటి సహకారం పుష్కలంగా వుండే స్త్రీలను అభివృద్ధి చేయటం, వారిని ఉద్యమాలలోకి రావని చెప్పటమే అవుతుంది! అనేకమంది తమ తమ కుటుంబాలలో వుండే స్త్రీలను అభివృద్ధి చేయటం - లేదా వారిని ఉద్యమంలోకి తీసుకువచ్చేటప్పుడు తగిన